# విముక్తి

శ్రీమతి యస్. రమణీ రవిశంకర్

శ్రీమతి మాధవికి,

సరిగ్గా పదిహేను సంవత్సరాల క్రితం మనిద్దరికీ జరిగినపెళ్లి. పెద్దలు ముచ్చటపడి చేసిన బొమ్మలపెళ్ళి పదేళ్ళనాకు, ఏడేళ్ళ నీకు, ఆనాడు జరిగింది నిజంగా పెళ్ళే అంటావా? పదిహేనేళ్లు, అనుభూతులూ, ఆనందాలు, మనిద్దరికీ మధ్య సున్నితమైన అనురాగబంధాన్ని పెంచలేవు సరికదా మనిద్దరం ఒకరికొకరం అపరిచితులుగానే మిగిలిపోయాం. ఏదో చదువుకొనే రోజుల్లో మీవూరు వచ్చేవాణ్ణి. అదయినా అమ్మానాన్నల బలవంతంమీదే. అప్పుడు నిన్నుచూస్తే నాకేమీ అనిపించేదికాదు. నేనో భర్తననీ, నీవో భార్యవనీ అనే ఊహ నాకు తట్టేదికాదు. చదువు పూర్తయి ఉద్యోగంలో చేరిన నేను సంక్రాంతికి మీవూరు వచ్చాను. చీకటి వెలుగుల మధ్య కలాపి చల్లిన చుక్కలు పెట్టి ఎలా కలపాలో చిస్తూ నిలుచున్న నిన్ను చూస్తూ యాను. నీ కంటే నీ ముందున్న పెట్టిన నేలనుచూస్తే అమావాస్య జరీ చుక్కల నల్లనిచీర ధరించిన అనిపించింది, ఎందుకో ఒకసారి చూసిన నువ్వు నన్ను చూసి లోపలికి వెళ్లిపోయావు. అచూపు నా కారోజు తట్టలేదు. అది నువ్వు చూసిన చూపని నాకు తర్వాత పించింది. ఆవూరు వదిలేదాక నువ్వు కనిపించలేదు. ఈ మధ్య మళ్లీ మనిద్దరం కలుసుకొనేలేదు. రోజులక్రితం వచ్చిన నీఉత్తరం నాలోని మానవత్వాన్ని, మగతనాన్ని లిపింది. నువ్వన్నట్లు పసిపిల్లలు వుండిపోరు, వాళ్లెదుగుతారు. చనా శక్తి పెరుగుతుంది. అప్పుడు మనగురించి ఏమనుకుంటారో కుండా పెద్దలు వాళ్ల సరదాకోసం వివాహానికి నిజంగానే అర్థం కుంటారు.

నువ్వు కాలేజీలో ఎవరినో ప్రేమించే వనీ, మీ యిద్దరికీ మధ్య, పెద్దలు నాచేత నీ మెడలో కట్టించిన తాళి, మీరిద్దరూ ఒకటవ డానికి అడ్డంగా వుందని, దానినుండి నీకు విముక్తి కలిగించమనీ నువ్వు నన్ను కోరిన కోరిక ఆచరణీయమైనదే! నీకు గుర్తుందా? ఈ మధ్యకాలంలో ఒకసారి నేను మీవూరు వచ్చాను. నీ చదువు పూర్తయిపోయింది. నాకూ ఉద్యోగం వచ్చింది. రెండు మూడు సార్లు నువ్వు నాతో ఏదో చెప్పబోయి ఆగి పోయావు ఆసాయంత్రం నువ్వే ఒక్కర్తివి పెరట్లో మూలగావున్న పాడుబడినబావిలోకి చూస్తూ నిలుచున్నావు. ఒంటరిగా నిన్ను జూసిన నేను నీదగ్గరకు వచ్చి 'కప్పల్ని జూస్తున్నావా'? అంటే 'అవునని' తలవూపి ఏదో చెప్పబోతున్న నిన్ను చెప్పనీయకుండా చప్పట్లుకొట్టి నవ్వుతూ నిలబడ్డ నీ చెల్లెలు మనిద్దరిమధ్య తెరదించేసింది.

నీ వుత్తరానికి జవాబుగా ఏదో పిచ్చిగా మగతనాన్ని తలచుకుంటున్నాననుకోకు, నా వుత్తరంతోపాటు నీ నుండి విడాకులు కోరుతూ నేనుపంపిన కాగితాలు అందుతాయి. యేనాడో పెద్దలు శాస్త్రిబద్ధంగా మనిద్దరి మధ్యా ఏర్పరచిన బంధాన్ని ఈనాడు మనం చట్టబద్ధంగా త్రెంచేసికుందాం.

ఆనాటి సాయంత్రం బావిలోకి తదేకంగా చూసిన నీకు అందులో కప్పలు కనిపించాయికదూ! వాటిని గమనించావా? ఆ బావిలోన్నే ఆ నాచులోనే ఆ చీకటిలోనే వుంటాయి కాని ఆ బావిని దాటి బయటకు రావడానికి ప్రయత్నించవు. ఎవరయినా ప్రయత్నించి వాటిని బయటకుతీస్తే బయట నున్న వెలుగుకి అవి తట్టుకోలేవు. తిరిగి ఆ బావిలోనికే చేరడానికి ప్రయత్నిస్తాయి. మన పెద్దలూ అంతే. వారిమూర్ఖత్వం క్రింద నలిగిపోయే పిల్లల గురించి ఆలోచించరు. వాళ్ల అర్థంలేని సరదాకూ, ఆచారాలకూ, మనమెందుకు తలవంచాలి? ఎదిరిద్దాం. చచ్చిపోతున్న తన ఆఖరికోరికగా ఏడ్చి గోల పెట్టి మనకు పెళ్ళిచేసిన నాయనమ్మ ఇంకా వుంది ఆవిడ మంచమెక్కినపుడల్లా కోరే కోరికలు తీర్చడం తన కర్తవ్యం అనుకుంటాడు నాన్న నాయనమ్మ కోరికలకు అంతు వుండదు. అవి అలా తీరిపోతూ వుంటాయి.

వివాహం అనెబండికి రెండు చక్రాలు సరిగ్గా వుండడం ఒక్కటేకాదు ముఖ్యం. ఆ సంసారపుబండి పయనించేదారంతా పున్నమి నాటి వెన్నెలై ప్రిసరించాలి. అప్పుడే ఆ వివాహ బంధం అందంగా గట్టిగా ముడి పడుతుంది. నీ భవిష్యత్ జీవితం నువ్వు నీ

కష్టమయిన రీతిలో మలచుకోవడానికి నాక భ్యంతరం లేకపోగా నీకు నా అండదండలు ఎప్పుడూ వుంటాయి ఒకరినొకరు అర్థంచేసుకొని ఒకరికోసం ఇంకొకరు జీవితం అన్న గట్టి నిర్ణయానికి వచ్చిన మీరు భవిష్యత్తులో కూడ అలాగేవుండాలని ఆశిస్తున్నాను. సంఘానికి, పెద్దలకీ, అర్థంలేని ఆచారాలకి తలదించక ఎదిరించి గర్వంగా నిలబడడమే గాక అడ్డంగా నిలచినవారే. ఎదిరించి నిలబడ్డ మనని చూసి ఆశ్చర్యపోయి, తమ పిల్లల్ని అర్థంచేసుకొని, వాళ్లని ఆదర్శంగా పెంచాలీ అనేకోరిక వాళ్లకి కలిగితే కలగనీ.

మన వివాహం రద్దయినరోజునె నీ నూతన జీవితాన్ని ప్రారంభించమని కోరుతున్నాను. నువ్వు నాటుకున్న నీ వైవాహికపు జీవితపు చిన్న మొక్క పెరిగి పెద్దదై మహావృక్షంగా మారి పదిమందికీ తన చల్లని నీడ నివ్వాలని, నువ్వు సుఖంగా, సంతోషంగా వుండాలనీ ఆశీర్వదిస్తున్నా, నీకంటె పెద్దగా, నీ తరానికి చెందిన ప్రతినిధిగా నిన్ను మనస్ఫూర్తిగా అభినందిస్తున్నా. ప్రతిఫలంగా నీనుంచి త్వరలో నాకు శుభలేఖ నందుకోవాలనీ, మన తిరుగుబాటు పెద్దలలో కాస్తయినా మార్పుతేవాలనీ కోరుకుంటూ, విడాకులకోసం నీనుండి అనుమతి కోరుతూ నిన్ను దీవిస్తున్నా.

భవదీయుడు "విశ్వం"

* * *

